# ఒంటరి కోయిల

హాస్పిటల్ ముందు కారుని పార్క్ చేసి స్టీరింగ్ లాక్‌చేసి ఓ చేత్తో స్టెతస్కోపు తీసుకుని మరో చేత్తో పొడుగాటి వాలుజడని వయ్యారంగా వెనక్కి విసిరి, కట్టుకున్న చీరని ఓ మారు ఆనందంగా చూసుకుంది సుమిత్ర. చూసుకుని చీర అంచులు సరిజేసుకుంటూ జ్ఞాపకం వచ్చిన ఒక భావగీతాన్ని హమ్ చేసుకుంది తనలో తను.

కులుకుతూ నడుస్తున్న డా. సుమిత్ర అడుగులకి సమంగా లయవేస్తోంది అటూ ఇటూ కదులుతున్న వాలుజడ. కుడిచేతిలో స్టెతస్కోపుని విష్ణు చక్రంలా తిప్పుతూ, చక్రాల్లాంటి తన కళ్ళని కూడా అటూ ఇటూ తిప్పుతూ, హాస్పిటల్ పోర్టికోని సుమిత్ర సమీపిస్తూంటే విష్ణుచక్రం తీసుకుని రథం దిగి బయలుదేరిన సత్యభామాదేవిలా అనిపిస్తోంది ఇటూ అటూ వెళుతున్న డాక్టర్లకీ, నర్సులకీ, పేషెంట్లకీను. తెలివి, అందం కొట్టవచ్చినట్లు కనిపిస్తున్న ఆమె ముఖం చూసే వాళ్ళకి ఎంతో ముచ్చట కలిగిస్తోంది. వచ్చే పోయే డాక్టర్లూ, నర్సులూ విష్ చేస్తుంటే, ముసి ముసినవ్వులతో సమాధానం ఇస్తోంది సుమిత్ర.

పోర్టికో అంతా నడచి హాస్పిటల్ వరండా మెట్లు ఎక్కుతోంది. మొదటి మెట్టు మీద కాలువేసిందల్లా 'కేర్.. కేర్' మని చంటిపిల్ల ఏడుపు వినిపించేసరికి ఆగిపోయి, త్రుళ్ళిపడి అటూ ఇటూ చూసింది సుమిత్ర. ఆ ఏడుపు హాస్పిటల్ లోంచి వచ్చింది కాదు.

మ...రి....?

పక్కకి తిరిగి చూస్తే, హాస్పిటల్ ప్రక్క ఖాళీ స్థలంలో, ఓ చెట్టుకి వేసిన చీర ఉయ్యాలలోంచి వచ్చిన శబ్దం అది... ఆకలితో మరీ మరీ ఏడుస్తోంది చీర ఉయ్యాల్లో చంటిపాప. ఇంతలో నెత్తిమీద పెద్దరాయి మోసుకెళ్తున్న ఓ పాతికేళ్ళ కూలి పడుచు, ఆ రాయినక్కడే పడేసి, మట్టి అయిన తన చేతుల్ని తన ఎంకి చీరకి తుడుచుకుంటూ, గబగబా రెండు అంగల్లో ఆ గుడ్డ ఉయ్యాల దగ్గరికి వచ్చి, పసిపాపని తీసి ప్రేమగా ముద్దు పెట్టుకుంటూ ''వచ్చేశానుగా తల్లీ.... ఊ... ఏడవకు.... నీకోసమేగా నాలుగు డబ్బులు వస్తాయని ఈ కూలీ పని చెయ్యడం? ఊ... ఏడవకు'' అని అరబ్బీ భాషలో అంటూ, ఆరాటంగా ఒళ్ళోకి తీసుకుని పాలు అందించింది.

ఆకలితో ఆత్రంగా తల్లి ఒడిలోకి ఇంకా దగ్గరగా చేరిపోతూ పాలు గుటగుటా తాగుతున్న ఆ పసిదాని తలమీద చెయ్యివేసి నిమురుతూ మాతృ వాత్సల్యంలో పరవశిస్తూ పాలు ఇస్తున్న ఆ తల్లిని ఆసక్తితో చూస్తూ కుడిచేతినీ, కుడిచేత్తో బాటు స్టెతస్కోపుని చెక్కిలికి చేర్చుకుని నిలబడి ఆ మట్టున మెట్టు మీద అలాగే నిలబడి పోయింది సుమిత్ర.

ఆమె మనస్సులో, గత స్మృతులు మెదిలాయి.

''నీ నడకల్లో నాట్యాలున్నాయి. నీ మనస్సు నిండా అనురాగాలున్నాయి'' అంటూ తనని మురిపించి వలచి వలపించుకున్న డాక్టర్ 'గోరే' తాళికట్టి తనని మధురంగా అనురాగంతో బంధించాడు. పెళ్ళయి నాలుగేళ్ళు పూర్తికాకుండానే తాను ఇద్దరు బిడ్డల తల్లి అయింది. తర్వాత గోరేలో ఏం మార్పు వచ్చిందో! ఏ అందాన్ని చూసి వరించాడో, ఆ అందాన్నే చూసి ఈర్ష్యపడటం ప్రారంభించాడు. చివరకు వదిలేశాడు. నిండా మూడు పదులు నిండని సుమిత్ర ఒంటరిగా మిగిలింది.

పిల్లల్ని పెంచుకుంటూ, వాళ్ళ మురిపాలు చూసుకుంటూ తను ఇండియాలోనే ఉండిపోతే బాగుండిపోను. కానీ, ధనం మీద వ్యామోహమో, ఏదో బోలెడు సంపాదించేసి వాళ్ళ భవిష్యత్తుకి బంగారు బాటలు వెయ్యాలనే ఆశో, తననింత దూరం తీసుకు వచ్చింది. కన్నపిల్లల్ని స్నేహితుల దగ్గర వదిలేసి, మాతృదేశాన్ని వదిలేసి, డబ్బుకోసం కేవలం డబ్బుకోసం, ఈ గల్ఫ్ దేశం వచ్చేసింది తను. తన మూడేళ్ళ కొడుకూ, తన చిన్నారి కూతురూ ఇద్దరూ లేకుండా ఇక్కడ ఒంటరిగా బ్రతకడం....?

పెద్ద బెంగ గుండెల్లోంచి ఉవ్వెత్తుగా పొంగింది.

ఆ కూలి మనిషి ఎంత అదృష్టవంతురాలు!

హాయిగా పిల్లకి పాలు ఇచ్చుకుంటూ మధురానుభూతిలో తన్నుతాను మరచి పరవశురాలవుతోంది! తనకి ఆ అదృష్టం లేదు. లేకపోవడం ఏవిటి? లేకుండా చేసుకుంది తను.

ప్రక్కనే, హాస్పటల్ బిల్డింగ్ పెంచుతూ కొత్త వార్డులు కడుతున్నారు. కట్టడం పనిలో అమ్మాయి అయి ఉంటుంది ఈమె. చిరిగిన పాత చీర. రవిక లేనేలేదు. జుట్టు అంతా ఎండుగడ్డిలా బిరుసెక్కిపోయి ఉంది. చేస్తున్నది కూలి పని. పైగా ఎండలో. దాంతో ఇరవై ఏళ్ళది అయినా నల్లగా గిడసబారి నలభై యేళ్ళదానిలా ఉంది. కాయకష్టం చేసుకొని కన్నపిల్లని పెంచుకుంటోంది. బిడ్డకి పాలు ఇచ్చుకుంటున్న ఆ మాతృమూర్తి ముఖంలో ఎంత ఆనందం! ఎంత సంతృప్తి!





ఆ విషయం తలుచుకునేసరికి సుమిత్రకి గుండెలు బరువెక్కాయి. ఆవేదనతో గుండెల్ని ఓమారు ఎడం చేత్తో రాసుకుని బాధగా గుటక మింగింది.

"పిల్లకి పాలిచ్చేవంకతో ఇక్కడికి వచ్చి కూచున్నావా?.. నడు.. నడు.." అంటూ ఒక్క అరుపు అరిచాడు మేస్త్రీ వచ్చి ఇరానియన్ భాషలో.

కర్కశమైన ఆకేకకి ఉలిక్కిపడి కెవ్వుమని ఏడ్చి తిరిగి తల్లిపాలని వెతుక్కోసాగింది ఆ పసికూన.

"ఏం?.. లేవమంటూంటే...?" మళ్ళీ అరుపు.

కూలి అమ్మాయి బతిమాలుకునే ధోరణిలో అతనికేసి దీనంగా ముఖంపెట్టి, అతను ఇంకా కళ్ళు ఎర్రజేసేసరికి బేలగా ఇటూ అటూ దిక్కులు చూసింది.

ఆమె జాలిగొలిపే చూపులు సుమిత్ర హృదయాన్ని ఛిద్రవిభాతం చేశాయి.

"అదేవిటయ్యా! ఇప్పుడే కదా ఒక్క నిముషం అయింది పాలివ్వడానికి వచ్చి? కోప్పడకు" అంది సుమిత్ర, మేస్త్రీకి సౌమ్యంగా సర్దిచెబుతూ. "వీళ్ళు ఇలాగే ఏదో వంకని పని ఎగ్గొడతారండీ.. సరే.. వచ్చిన ఆ పిల్లని అక్కడ పడుకోబెట్టి రా" అని చెప్పి, సుమిత్ర మాట మీద గౌరవంతో వెళ్ళిపోయాడు మేస్త్రీ.

"హలో సుమిత్రా గుడ్ మార్నింగ్... ఇక్కడ నిలబడ్డారేవిటి?"

సుమిత్ర ఉలిక్కిపడి చూసింది. డాక్టర్ రఘు! నవ్వుతూ చూస్తున్నాడు తనకేసి.

"నైట్ డ్యూటీ అయి మీరు ఇందాకనే వెళ్ళి ఉంటారు. మళ్ళీ వెంటనే వచ్చారేవిటి హాస్పటల్‌కి?"

ఆశ్చర్యంగా అడిగింది... ఇద్దరూ, పక్కపక్కని నడుస్తూ హాస్పటల్ లోపలికి వెళ్ళారు. "మన వృత్తికి ఇది తప్పదుగదండీ. రాత్రి ఒక డెలివరీ కేసు చెయ్యాల్సివచ్చింది. పరిస్థితి క్రిటికల్ అయి ఆపరేషన్ చేసి బిడ్డని తీయాల్సి వచ్చింది. ఓ స్టేజీలో ఆక్సిజన్ కూడా ఇవ్వాల్సి వచ్చింది...."

"ఇంతకీ బేబీ, మదరూ ఇద్దరూ సేఫ్టీగా ఉన్నారా?" ఆదుర్దాగా అడిగింది సుమిత్ర వరండా రెండుగా చీలుతున్న చోట్లో ఆగి....

రఘు నవ్వి "ఆ...ఆ... కేసు పొజిషన్ ఎలా ఉందో చూసి, మార్నింగ్ డ్యూటీ డాక్టర్‌కి పరిస్థితి పర్సనల్‌గా చెప్పి వెళదాం అని, కాఫీ తాగి వెంటనే మళ్ళీ వచ్చాను" అన్నాడు.

పోలాప్రగడ రాజ్యలక్ష్మి

''ఏసీ.... అని అక్కడనుంచి కదలబోయింది సుమిత్ర. కాని రఘు ఇంకా అక్కడే నిలబడిఆమెకేసి చూస్తున్నాడు.

సుమిత్ర ఆగి ''అలా వింతగా చూస్తున్నారేవిటి?'' అంది.

''భలే వారే. మీరు మాట్లాడుతున్నారు కదా అని ఆగాను... దీనికి అర్థాలు ప్రతిపదార్థాలు తీస్తారేవిటి?... మీ మనస్సు ఇవాళ ఏం బాగోలేదేవిటి?

అన్నాడు రఘు స్టెతస్కోపు మెడ చుట్టూ వేసుకుంటూ.

''మాటలు ఎదురు పట్టిస్తారు బాబూ మీతో మాట్లాడితే. మీకూ మీ మాటలకీ ఓ నమస్కారం'' అంటూ బిడియంగా ముందుకు నడిచింది సుమిత్ర.

''ఈవినింగ్ మనవాళ్ళంతా అలా వస్తారు... మీరు?''

''ఆ... ఆ... తప్పకుండా వస్తాను'అని దూరం నుంచే జవాబు చెబుతూ లేబర్ వార్డ్‌లోకి వెళ్ళిపోయింది సుమిత్ర.

పేషెంట్లని పలకరిస్తోంది... చార్టులు పరిశీలిస్తోంది. అడుగులో అడుగువేస్తూ నర్సు చెబుతున్న వివరాలు వింటోంది.''ఊ...ఉహూ...'' అని అంటోందే కాని సుమిత్రకి, ఇందాకటి కూలి మనిషీ, బిడ్డ పట్ల ఆమెకు గల మమకారం అవే జ్ఞాపకం వస్తున్నాయి. పిల్లకి పాలివ్వనియ్యడం లేదని ఆమె బాధ. ఈ వంకన పని ఎగ్గొడుతోందని మేస్త్రీ బాధ. మూడేళ్ల బాబునీ, ఏడాది నిండని పాపనీ ఇండియాలో వదిలి వచ్చేశాను. వాళ్లను ఇక్కడికి తెచ్చుకోడానికి ఇంతవరకూ వీసా లభించలేదని తన బాధ. ఇలా ఎవరి గుండెల్లో బాధ వాళ్లది.

ఒక్కొక్కప్పుడు, ఫీ...డబ్బు కోసం పిల్లల్ని ఇలా పరాయిపంచన వదిలేసి వచ్చానేమిటి అని తనమీద తనకి కోపం వచ్చి, నుంచున్న పళాన వెళ్లి వాళ్ల దగ్గర వాలాలనిపిస్తుంది. మళ్ళీ ఇంకొకప్పుడు డబ్బు గుర్తుకొచ్చి ''నెలకి పద్దెనిమివేల జీతం మీద మూడేళ్ళ కాంట్రాక్టు రాసి వచ్చింది తను. కాంట్రాక్టు అయితే ఇండియా వెళ్ళేటప్పుడు మూడు నాలుగు లక్షలు పెట్టుకెళ్లవచ్చు. ఆ తర్వాత ఆ డబ్బుతో పిల్లల్ని దర్జాగా పెంచుకోవచ్చు. ఎన్నాళ్ళు కష్టపడితే సంపాదించగలదు ఆ డబ్బు? అనిపించి మళ్ళీ మనస్సు సర్దుబాటు చేసుకుంటుంది.

నిజానికి సుధ అదృష్టంతో తన దురదృష్టాన్ని పోల్చుకుని తనపరిస్థితిని భరించలేకే కదా, తను ఈ గల్ఫ్ దేశాలకి రావడం అదీను! సుధ తనతోనే మెడిసన్ చదివింది. ప్రాక్టీసు కలిసొచ్చి నాలుగేళ్ళలోనే ఏడెనిమిది లక్షలు సంపాదించింది. అంతకంటే అందగాడైన డాక్టరు సుధాకర్‌ని భర్తగా సంపాదించింది. నిత్యం సుధ అదృష్టం చూస్తూ, తన దురదృష్టానికి కుమిలిపోతూ ఆవేదన తప్పించుకుందామని దేశం కాని ఈ దేశం వస్తే ఇప్పుడు పిల్లల్ని ఎడబాసి ఉండలేక మరో కొత్తవేదన తన మనస్సుని కుంగదీస్తోంది. బాధతో గిజగిజలాడింది సుమిత్ర. గుటక మింగబోతే గుంతులో నెప్పిగా అనిపించింది.

ఇవాళ ఆలోచనలు ఏకముసురుకుంటూ వచ్చి తనని ఏవిటిలా బాధ పెడుతున్నాయి? ఒక గంట క్రితం కొత్త చీరకట్టుకుని ఎంత మురిసిపోయింది తను? ఎంత సరదాగా వచ్చింది హాస్పటల్‌కి? ఇందాకటి సుమిత్రేనా తను? నెప్పిగా ఉన్న గొంతుని ఓమారు నిమురుకొంది.

''డాక్టర్ సుమిత్రా! 'బి'వార్డులో పదోనెంబరు బెడ్ చంటిపిల్లాడిని ఓ మారు చూడండి. నేను రౌండ్స్‌కి వెళుతున్నాను'' అంటూ మరో డాక్టరు చెప్పి వెళ్ళిపోయాడు. సుమిత్ర ఆలోచనల్లోంచి తేరుకుని, 'ఏమైంది?' అంటూ గాభరాగా అటు నడిచింది. పిల్లవాడిని అప్పుడే థియేటర్‌లోకి తీసుకువెళుతున్నారు. సుమిత్ర రెండు అంగల్లో థియేటర్‌లోకి వెళ్ళింది.


టేబిల్ మీద ఉన్న పిల్లవాడు నిముషాల మీద నీలంరంగులోకి మారిపోతున్నాడు. థియేటర్ అవల వరండాలో గోడకి జేర్లాబడి, ఆ పిల్లాడి తల్లి ''డాక్టర్... నా బంగారు తండ్రిని బతికించండి... నాకు పుత్రభిక్ష పెట్టండి డాక్టర్...'' అంటూ గోడు గోడున ఏడుస్తోంది.

డాక్టర్లందరూ ఏం చెయ్యాలో తోచక కాళ్ళు చేతులూ విరగ దొక్కుకుంటున్నారు. సుమిత్రకి వెంటనే ఆ కుర్రాడి బ్లడ్ పాయిజన్ అయిపోయిందని గ్రహించి, ఓ పక్క నుంచి అతని వంట్లో రక్తం తీసేసి, మరోపక్క నుంచి అదే గ్రూప్ బ్లడ్ ఎక్కించడానికి అన్ని హంగులూ సిద్ధం చేసింది. గంట గంటన్నర హోరాహోరీ మృత్యువుతో పోట్లాడిన కుర్రాడిని బతికించగలిగింది. ''సుమిత్రగారు సమయస్ఫూర్తితోవ్యవహరించారు కనుక గాని లేకపోతే కుర్రవాడు దక్కేవాడు కాదు'' అని అంతా ఆమెని ప్రశంసించారు. కుర్రాడి తల్లి ఆనందానికింకా అవధులే లేవు. ఆమె కళ్ళల్లో కనిపించిన సంతోషం చూసి, మాతృప్రేమ ఎంత బలమైందో, ఇదిగో, ఇలాంటప్పుడు తెలుస్తుంది. అనుకుంది సుమిత్ర. పిల్లలపట్ల స్త్రీకి ఉండే ప్రేమ ఎంత ఉన్నతమైందీ! పురుషుడి ప్రేమలో ఇంతటి ఔన్నత్యం ఉంటుందా?

సుమిత్ర నిట్టూర్చింది. గోరే తనని, పిల్లల్నీ వదిలేసి ఇంకో భార్యతో ఉంటున్నాడు. అంత సునాయాసంగా పిల్లల్ని అతను మరిచిపోయాడు. తను మరచిపోగలదా? ఇలా వాళ్ళని ఇండియాలో వదిలి వచ్చినందుకే తను బాధ పడిపోతోంది!.. మళ్ళీ మనస్సు అంతా వికలమై గుండె బరువెక్కసాగింది. కాస్త మార్పు తెచ్చుకుంటేనే కాని, ఈ ఆలోచనల నుంచి తనకి కాస్త విశ్రాంతి లభించదు. ఇలా అనుకుని గబగబా హాస్పటల్‌లో డ్యూటీ పూర్తిచేసుకుని బయలుదేరింది. ఈపాటికి పట్నాయక్ ఇంట్లో తెలుగువాళ్ళంతా సమావేశమై తన కోసం ఎదురుచూస్తూ ఉంటారనుకుంటూ -

సుమిత్రని చూసి రఘు ఎదురువచ్చాడు. తెలుగువారు పదిమందీ ఒకచోట చేరి ఒకరి కష్టసుఖాలు మరొకరికి చెప్పుకుంటూ పరస్పరం ఆప్యాయంగా పలకరించుకునే సరికి, అందరికీ ఏదో సెదదీరినట్లయింది. ఎవరి సమస్యల్ని ఎవరూ తీర్చలేరు. అయినా ఒకరి బాధల్ని మరొకరు సానుభూతితో వింటే అదొక సంతృప్తి ఓదార్పును.

పట్నాయక్ దంపతులు వారం పదిరోజుల




బదులుగా...

''నాకు చేబదులు కావాలంటే ఆ ఏడు కొండల్నే అడుగుతా గురూ...''

''ఏంటి... వాడు నీకు మంచి మిత్రు

డా...?'' అడిగాడు అనుమానంగా మిత్రుడు.

''అబ్బే కాదురా... వాడికి మతిమరుపు జాస్తి ...''

క్రితమే ఇండియా వెళ్ళి వచ్చారు. వచ్చేటప్పుడు ఆవకాయ, గోంగూర వంటి తెలుగు పచ్చళ్ళూ ఊరగాయలూ తెచ్చారు. అవి వడ్డిస్తూ తెలుగు వాళ్ళకి వాళ్ళ ఇంట్లో విందు ఏర్పాటు చేశారు. సుమిత్ర నవ్వుతూ, ''మొత్తానికి దేశాన్ని వదిలి రాగలిగారు కాని, తెలుగు ఊరగాయల్ని మాత్రం వదలలేక వెంట తీసుకువచ్చారన్నమాట!'' అంది. అంతా నవ్వుకున్నారు.

భోజనం చేస్తున్నప్పుడు రఘు కబుర్లు చెబుతూ జోక్స్ వేస్తూ అందర్నీ నవ్విస్తూనే ఉన్నాడు. సుమిత్ర చాలా సేపు అతణ్ణే విచిత్రంగా చూసి చూసి చివరికి అడిగింది. ''మిమ్మల్ని చాలా రోజుల నుంచి చూస్తున్నాను. మేం అంతా రకరకాల సమస్యలతో నిత్యమూ సతమతమవుతూ ఉంటాము. మీరేమిటి? ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటారు. మీకేం సమస్యలు లేవా?'' అని.

రఘు నవ్వి ''భలేవారే... సమస్యలు లేనివారెవరూ?'' అన్నాడు. సుమిత్ర ''మిమ్మల్ని చూస్తే లా అనిపించదు'' అంది. రఘు ముఖం కాస్సేపు వర్ణం అయింది. అంతలోనే తేరుకుని ''అయితే నండీ'' అన్నాడు నవ్వుతూ.

''చిన్నప్పుడే నాకు మా పెద్దవాళ్ళు మా మేనగావ కూతురితో పెళ్ళి జరిపించారు. దానితో పురం గోడతో చెమ్మచెక్క లాంటిది. అయినా కు ముగ్గురు సంతానం. ఆశయాలు ఆనందాలు మీలేవు. జీవితం చప్పగా సాగుతోంది. అందుకే స్తబ్దతని భరించలేక, డబ్బు సంపాదించాలి అనే కే ఒక ఆశయంతో ఇలా విరక్తిగా వచ్చేశాము శంవదిలి''. ఎంత నవ్వుతూ చెప్పాలని ప్రయత్నించినా రఘు కంఠంలో విషాదం ధ్వనించనే ధ్వనించింది.

దాంతో సుమిత్రకి జాలేసింది. ఇంత సరదాగా ఉండే వ్యక్తికి, ఏ సరదాలు సంస్కారమూ తెలియని భార్యతో వివాహమైందా పాపం అనుకుంది. ఆమె ముఖంలో విషణ్ణతని చూసి రఘు ''నా కథ చెప్పి మనస్సుని వికలం చేశానా?'' అన్నాడు.

సుమిత్ర వెంటనే సర్దుకుని ''ఆహహ... నాకే నా... ఇండియాలో ఉన్న మా అబ్బాయి, అమ్మాయి జ్ఞాపకం వచ్చారు. అంతే....'' అంది కళ్ళు తుడుచుకుంటూ.

''ఏమిటిది సుమిత్రగారూ!'' అన్నాడు రఘు ంగారుగా.

''అవునండీ... మా అబ్బాయి కబుర్లు జ్ఞాపకం వస్తే నాకు ఏడుపు వస్తుంది.... మద్రాసు వచ్చి విమానం ఎక్కాలి కదా... అందువల్ల మద్రాసుకి రైల్లో బయలుదేరాను. స్టేషనులో మా అబ్బాయి ఏమన్నాడో తెలుసా అమ్మా నువ్వు ఎందుకు వెళుతున్నావు మమ్మల్ని వదిలి? అల్లరి చేస్తున్నామనా? పోనీ చెల్లాయినైనా తీసుకువెళ్ళు. అయినా దానికేం తెలుసు? బాధ అంతా నాదే'' అని. నాకు ఏడుపు ఆగలేదు. మూడేళ్ళవాడు వాడి మాటలు విని నాతోపాటు రైల్లో ఉన్నవాళ్ళు కూడా కళ్ళ నీళ్ళు పెట్టుకున్నారు. ''ఇంత పసిపిల్లల్ని వదిలి ఎందుకమ్మా వెళ్ళడం?... ఆపరేషన్లు చేసేవాళ్ళు మీ డాక్టర్ల గుండెలు బండరాళ్ళు అంటూ నన్ను కేకలేశారు. నా నోటివెంట మాట రాకుండానే రైలు కదిలింది. పిల్లలూ, స్టేషనూ అంతా కనుమరుగైపోయింది'' అంటూ సుమిత్ర వెక్కి వెక్కి ఏడ్చింది.

రఘు హృదయం జాలితో విలవిల్లాడింది.

''నో... నో... ఏమిటలా బాధ పడతారు చిన్నపిల్లలా? మీరు వృత్తిరీత్యా ఎదిగారు. కాని మీరు ఇంకా పసివారి మనస్తత్వంతోటే ఉన్నారు. చూడండి ఆవకాయ ఘుమఘుమలు హాలంతా ఎలా వ్యాపించాయో....'' అంటూ ఏవేవో మాటలు చెప్పి సుమిత్రని మరిపించడానికి ప్రయత్నించాడు. రఘు లాలనగా మాట్లాడేసరికి సుమిత్ర మనస్సుకి కొంత ఊరట కలిగింది.

రెండు మూడు రోజులు గడిచాయి.

ఆ రోజు పేపర్లో ''ఘోరప్రమాదం! భారత దేశానికి చెందిన విమానం అట్లాంటిక్ సముద్రంలో కూలిపోయింది'' అన్న వార్త చదివి చకితురాలై భయంతో వణికిపోయింది సుమిత్ర.

సైంటిస్టులు, డాక్టర్లు, మేధావులు, స్త్రీలు, పసికూనలు. ఎంతమంది అంత ఎత్తునుంచి కూలిపోయి పాతాళంలోకి తొక్కివేయబడ్డారో... ఏ విజ్ఞానం అయితే మనిషికి సౌఖ్యాన్నిచ్చిందో అదే మారణహోమానికి తోవకూడా అవుతోంది.. ఎంత డబ్బు ఖర్చు పెట్టినా పోయిన ఆ ప్రాణాలు తిరిగి వస్తాయా?'''

డబ్బు ఎంత నిరుపేదది ప్రాణాల ముందు?

సుమిత్ర మనస్సు సముద్రఘోషలా అల్లకల్లోలం అయింది....

ప్రాణాలూ—ప్రేమా—మమతలూ

ఇవే విలువైనవి. ఎంత డబ్బయినా ఎన్ని లక్షలైనా చిల్లపెంకు విలువ చెయ్యదు. ఈ ఘోర ప్రమాదం వల్ల తనకి అర్థమైన నగ్నసత్యం ఇది.

తను ఏం చేసింది? ఏడుస్తున్న పసికూనల్ని వదిలి ఈ దేశం వచ్చింది డబ్బు కోసం...

చెట్టుమీద పక్షులు పిల్లల నోటికి ఆహారం అందిస్తూ, ఒక్క క్షణం పిల్లల్ని వదలకుండా పిల్లల్ని ప్రాణంగా చూసుకుంటాయే! కూలీ నాలీ చేసుకుంటున్న వాళ్ళు తనకంటే నయం, పసిపిల్లలకి పాలు ఇచ్చి పెంచుకుంటున్నారు. వెళ్ళిపోతాను... ఏమైనా సరే ఈ ఉద్యోగానికి రాజీనామా చేసి నా దేశం వెళ్ళి, కన్నబిడ్డల్ని చూసుకుంటూ, పెంచుకుంటూ అక్కడే ఉండిపోతాను. ఈ ఉద్యోగం, ఈ డబ్బు ఏం అక్కర్లేదు... పిల్లల్ని ఎవరికో పెంచమని అప్పగించి కోయిలగా బతకడం కంటే, పిల్లల్ని పెంచుకుంటూ కాకిలా బతకడం మంచిది... వెళ్ళిపోతాను—వెళ్ళి పోతాను....

సుమిత్ర నిర్ణయం విని ''తొందర పడుతున్నారేమో. మీరు వెళితే నాకు బాగుండదు'' అన్నాడు రఘు.

''రఘూ! నన్ను ప్రలోభ పెట్టకు. నా నిర్ణయాన్ని మార్చుకోను'' అని దృఢ సంకల్పానికి వచ్చిన సుమిత్రకి మనస్సు అప్పుడు స్థిమితపడింది. అప్పుడే ఆమె ఊహకి రెక్కలు వచ్చి, వాటిమీదే ఎగిరి, ఇండియాకి వచ్చి, బోసినవ్వులు నవ్వుతున్న ఇద్దరి పిల్లల్నీ తన గుండెల్లోకి తీసుకుని తృప్తిగా ఊపిరి పీల్చుకుంది. అంతవరకు ఒంటరి కోయిలలా మౌనంగా రోదిస్తున్న సుమిత్ర మాతృహృదయం. ○

